
# 9 గుణకారం-1



1. కింది బొమ్మను చూడండి. చెట్ల వరుసలను గమనించండి. మొత్తం ఎన్నో చెప్పండి.



© SCERT not to be republished

టీచర్ : రవి ! బడిలో చెట్లు ఎన్ని అడ్డువరుసల్లో ఉన్నాయి.

రవి : రెండు అడ్డువరుసలు.

టీచర్ : రవి! వరుసకు ఎన్ని చెట్లు ఉన్నాయి. అవి మొత్తం ఎన్ని?

రవి : వరుసకు ఆరు చెట్లు ఉన్నాయి. మొత్తం 6 + 6 = 12

*అనగా రెండు వరుసలో ఆరేసి చెట్లు ఉన్నాయి.*

*దీనిని 2 × 6 = 12 గా రాస్తాం. అంటే*

*2 సార్లు (మార్లు) '6' ను కూడడం.*

| |
|---|
| 6 + 6 = 12 |
| 2 × 6 = 12 |

టీచర్ : రహీం! బడిలో చెట్లు ఎన్ని నిలువు వరుసల్లో ఉన్నాయి?

రహీం : ఆరు నిలువు వరుసలు.

టీచర్ : రహీం! వరుసకు ఎన్ని చెట్లు ఉన్నాయి. మొత్తం ఎంత?

రహీం : వరుసకు రెండు చెట్లు ఉన్నాయి. మొత్తం చెట్లు 2 + 2 + 2 + 2 + 2 + 2 = 12.

*అనగా ఆరు వరుసలో రెండేసి చెట్లు ఉన్నాయి.*

*దీనిని 6 × 2 = 12 గా రాస్తాం. అంటే*

*6 సార్లు (మార్లు) '2' ను కూడడం.*

| |
|---|
| 2 + 2 + 2 + 2 + 2 + 2 = 12 |
| 6 × 2 = 12 |

ఇలా ఒక సంఖ్యను మళ్లీ మళ్లీ కూడడాన్నే ఆవర్తన సంకలనం (కూడిక) అంటాము.

2 ☒ 6 = 12;  6 ☒ 2 = 12

లలో వాడిన '×' గుర్తును గుణకారపు గుర్తు అంటారు.


ఆవర్తన సంకలన మరో రూపం 'గుణకారం'.




**పై బొమ్మలో చెట్ల వరుసలను, వరుసల్లో ఉండే చెట్ల సంఖ్య ఆధారంగా గుణాకార భావనను ఆవర్తన సంకలనంగా గుర్తింపజేయండి. గుణకార గుర్తును పరిచయంచేయండి.**

**2. ఫ్యాను బొమ్మలు చూడండి. రెక్కలు లెక్కించండి. ఎన్నో చెప్పండి.**


**గుణకారం:**




ఒక ఫ్యానుకు 3 రెక్కలు = 1 × 3




2 ఫ్యాన్లకు 3 + 3 = 6 రెక్కలు = 2 × 3



3 ఫ్యాన్లకు 3 + 3 + 3 = 9 రెక్కలు = 3 × 3



4 ఫ్యాన్లకు 3 + 3 + 3 + 3 = 12 రెక్కలు = 4 × 3



5 ఫ్యాన్లకు 3 + 3 + 3 + 3 + 3 = 15 రెక్కలు = ....................................

©SCERT not to be republished

పై గుణకారాలను పట్టికలో రాసిన

కావున

| |
|---|
| 1 × 3 = **3** |
| 2 × 3 = **6** |
| 3 × 3 = **9** |
| 4 × 3 = **12** |
| 5 × 3 = **15** |

**3, 6, 9, 12, 15** లను **‘లబ్దాలు’** అంటారు




**పై బొమ్మలలో ఫ్యాను రెక్కలు లెక్కింపజేస్తూ గుణకారాన్ని పరిచయం చేయండి. లబ్దాలను గుర్తింపజేయండి.**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

3. కింద కప్ప – గంతులను చూడండి. ప్రతిసారి ఒక గంతులో రెండు అడుగులు దూకుతుంది. దీని ఆధారంగా గళ్లను పూరించండి.




| గంతుల సంఖ్య | మొత్తం అడుగులు | చేరిన సంఖ్య | గుణకార రూపం |
|---|---|---|---|
| 1 | 2 | 2 | 1 × 2 = 2 |
| 2 | 2 + 2 | 4 | 2 × 2 = 4 |
| 3 | 2 + 2 + 2 | 6 | 3 × 2 = |
| 4 | | | 4 × 2 = |
| 5 | | | |
| 6 | | | |
| 7 | | | |
| 8 | | | |
| 9 | | | |
| 10 | | | |

© SCERT not to be republished


పై బొమ్మను పరిశీలింపజేయండి. కప్ప దూకిన గంతులను లెక్కింపజేయండి. గుణకార రూపాలు రాయించండి.

## అభ్యాస కృత్యాలు

1. కింది చేతి వేళ్లను లెక్కించండి. ఖాళీ గళ్లను సరైన సంఖ్యలచే పూరించండి.



© SCERT not to be republished

| | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఒక చేతికి వేళ్లు | = | | | | | | | | | 5 | = | 1 | × | 5 | = | 5 |
| రెండు చేతులకు వేళ్లు | = | | | | | | | 5 | + | 5 | = | 2 | × | 5 | = | 10 |
| మూడు చేతులకు వేళ్లు | = | | | | | ☐ | + | ☐ | + | ☐ | = | ☐ | × | ☐ | = | ☐ |
| నాలుగు చేతులకు వేళ్లు | = | | | ☐ | + | ☐ | + | ☐ | + | ☐ | = | ☐ | × | ☐ | = | ☐ |
| ఐదు చేతులకు వేళ్లు | = | ☐ | + | ☐ | + | ☐ | + | ☐ | + | ☐ | = | ☐ | × | ☐ | | ☐ |

అభ్యాస కృత్యాలు 1 నుండి 10 వరకు పిల్లలు సొంతంగా చేయడానికి సూచనలు అవగాహనపరచండి.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

**2. కింది కూడికలకు గుణకార రూపం రాయండి.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ఉదా: | 4 + 4 + 4 + 4 + 4 | = | 5 | × | 4 | = | 20 |
| (అ) | 7 + 7 + 7 + 7 | = | | × | | = | |
| (ఆ) | 3 + 3+ 3 + 3 + 3+ 3 + 3 | = | | × | | = | |
| (ఇ) | 6 + 6 + 6 + 6 + 6 | = | | × | | = | |
| (ఈ) | 2 + 2 + 2 + 2 + 2 + 2 | = | | × | | = | |

**3. కింది గుణకారాలకు ఆవర్తన సంకలన రూపాలు రాయండి.**





| | | | |
|---|---|---|---|
| ఉదా : | 7 × 8 | = | 8 + 8 + 8 + 8 + 8 + 8 + 8 |
| (అ) | 3 × 4 | = | |
| (ఆ) | 6 × 5 | = | |
| (ఇ) | 8 × 3 | = | |
| (ఈ) | 5 × 2 | = | |
| (ఉ) | 4 × 6 | = | |

© SCERT not to be republished



సూచనలకు అనుగుణంగా పై అభ్యాసాలను పిల్లలు సొంతంగా చేసేలా అవగాహన కల్పించండి.

**4.** చుక్కలను నిలువు అడ్డువరుసలలో లెక్కించి పట్టిక నింపండి. వాటి గుణకార రూపం రాయండి.

| చుక్కలు | నిలువు వరుసలు | అడ్డు వరుసలు | గుణకార రూపం |
|---|---|---|---|
|  | 5 | 3 | 5 × 3 = 15 |
|  | 3 | 5 | .................. |
|  | ............. | ............. | .................. |
|  | ............. | ............. | .................. |

5×3 = 3×5 = 15

__×__ = __×__ = __

**5.** కింది గుణకారాలు చేయండి.

(అ) 4 × 5 =

(ఆ) 3 × 4 =

(ఇ) 5 × 2 =

(ఈ) 8 × 6 =



© SCERT not to be republished

**6.** అడ్డు, నిలువు వరుసలలో సంఖ్యలను గుణించి లబ్ధాన్ని వాటికెదురుగా గల గడిలో రాయండి.

| × | 4 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|
| 2 → | 8 | | | | |
| 3 | | | | | |
| 5 | | | | | |

ఉదా:- 2 × 4 = 8



సూచనలకు అనుగుణంగా పై అభ్యాసాలను పిల్లలు సొంతంగా చేసేలా అవగాహన కల్పించండి.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

**7. కింది గుణకారాల్లో ఒకదాని జవాబు వేరుగా ఉంది. దానిని గుర్తించి '◯' చుట్టండి.**

| | | | |
|---|---|---|---|
| ఉదా: | 4 × 3; | 6 × 2; | (5 × 4) |
| (అ) | 2 × 8; | 4 × 4; | 3 ×4 |
| (ఆ) | 6 × 6; | 7 × 6; | 9 × 4 |
| (ఇ) | 8 × 5; | 8 × 3; | 6 × 4 |

**8. గళ్లను పూరించండి.**

ఉదా: [3] × [4] = [4] × [3]

(అ) [5] × [6] = [6] × [ ]

(ఆ) [2] × [5] = [ ] × [ ]

(ఇ) [ ] × [ ] = [8] × [7]

(ఈ) [3] × [ ] = [9] × [3]



**9. జతపరచండి.**

| | |
|---|---|
| 2 + 2 + 2 + 2 లకు గుణకార రూపం | 27 |
| 9 × 3 | 6 × 3 |
| 2 × 3 | 12 |
| 3 + 3 + 3 + 3 + 3 + 3 | 5 + 5 + 5 |
| ఆరు సైకిళ్లకు చక్రాలు | 4 × 2 |
| 3 × 5 | 3 × 2 |




**సూచనలకు అనుగుణంగా పై అభ్యాసాలను పిల్లలు సొంతంగా చేసేలా అవగాహన కల్పించండి.**

© SCERT not to be republished

## 10. ఆట ఆడండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 ● | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | 30 |
| 31 | 32 | 33 | 34 | 35 | 36 |




- ఈ ఆటని ఇద్దరు ఆడండి.
- 1, 2, 3, 4, 5, 6 సంఖ్యలు గల రెండు పాచికలను తీసుకోండి.
- మొదటగా ఒకరు రెండు పాచికలను కలిపి ఒకేసారి వేయండి.
- పడిన పాచికలపై సంఖ్యల లబ్ధాన్ని చార్టుపై గుర్తించండి. గుర్తుగా ఒక రాయి ఉంచండి.

  ఉదా:- సంఖ్యలు 2, 5

  $2 \times 5 = 10$
- ఇలాగే ఒకరి తరువాత ఒకరు ఆడండి. పడిన సంఖ్యల లబ్దాల ఆధారంగా తమ గుర్తుగా రాయిని చార్టుపై ఉంచండి.
- ఒక సంఖ్యపై గుర్తు ఉంచిన తర్వాత మరొకసారి అదే ఫలితం వచ్చినా ఆ సంఖ్యపై గుర్తు ఉంచరాదు. రెండవ విద్యార్థికి పాచిక వేయడానికి అవకాశం ఇవ్వాలి.
- ఇలా పదిసార్లు ఆడగా ఎవరి గుర్తులు ఎక్కువ చార్టుపై ఉంటే వారు గెలిచినట్లు.

© SCERT not to be republished


పై సూచనలకు అనుగుణంగా ఆటను ఆడించండి. గుణకారాలపై అభ్యాసం కల్పించండి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ